

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

30 బుధవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## దిర్శించర్ల గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

- గ్రామ సర్పంచ్ బుర్రి శ్రీను యాదవ్




**హుజూర్నగర్ సెప్టెంబర్ 29 (సత్యనిష్ఠ):** దిర్శించర్ల గ్రామ అభివృద్ధికి అనే రకాలుగా కృషి చేస్తున్నానని ఆ గ్రామ సర్పంచ్ బుర్రి శ్రీను యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గెలిచిన తర్వాత గ్రామంలో అనేది అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గ్రామానికి 350 వరకు ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ కింద మంజూరు చేశారని అన్నారు. గ్రామం నుండి గంగమ్మ గుడి దాకా సిసి రోడ్లు వేయడం జరిగిందని అన్నారు .రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సీఎం అవుతారని నమ్మకం తమకు ఉందని అన్నారు . గ్రామంలో కొద్దిగా డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని అన్నారు. మంత్రి సహకారంతో అన్ని రంగాల్లో ముందు వెళ్దాం అన్నారు.

## దక్షిణ భారత చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ఎం జి యు వి సి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్



**నల్లగొండ-సెప్టెంబర్ 29( సత్యనిష్ఠ)**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం ఆధ్వర్యంలో తలపెట్టిన 45వ సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెషన్ ఏర్పాట్ల సమీక్షను, స్థానిక సెక్రటరీ ఆధ్వర్యంలో సవివరంగా పొందుపరిచిన సర్కిలర్ను ఉప కులపతి మరియు కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిస్టరీ కాంగ్రెస్ ద్వారా దక్షిణ భారత చరిత్ర వైభవాన్ని చాటి చెప్పాలని, ఈ సమ్మేళనం విలువైన చారిత్రక అంశాలను వెలికి తీసే సందర్భంగా పేర్కొన్నారు. దేశ నలుమూలల నుండి చరిత్రకారులు పాల్గొనే విధంగా ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ప్రిన్సిపాల్ డా అరుణప్రియ, డా శ్రీదేవి, డా హరీష్ కుమార్, ఆచార్య వసంత, ఆచార్య రఘురామారావు, డా వై ప్రశాంతి, ఆచార్య అలువాలా రవి, ఆచార్య శ్రీనివాస్, చరిత్ర విభాగ అధ్యాపకులు ఆచార్య విజయబాబు, డా పసస రామకృష్ణ, డా షరీఫ్, డా శ్రీనివాస్, వివేక్, డా జక్కా సురేష్ రెడ్డి, డా హైమావతి, డా శివరాం, డా సబినా హెరాల్డ్ పాల్గొన్నారు.

## హనుమయ్య గూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

- గ్రామ సర్పంచ్ బానోతు మంగమ్మ సోమ్లా నాయక్



**హుజూర్నగర్-సెప్టెంబర్ 29 (సత్యనిష్ఠ):** హమ్మయ్య గూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను అని ఆ గ్రామ సర్పంచ్ బానోతు మంగమ్మ సోమ్లానాయక్ అన్నారు. ఈ సందర్భంగా సోమ్లా నాయక్ మాట్లాడుతూ తమ గ్రామంలో 500 ఓట్లు ఉన్నాయని అన్నారు . తమను గ్రామ ప్రజలు ఏగ్రీవంగా సర్పంచ్ ఎన్నుకున్నారని అన్నారు. గ్రామంలో ఎనిమిది వార్డులు ఉన్నాయని అన్నారు. తాము సర్పంచ్గా గెలిచిన తర్వాత గ్రామంలో రిపేరుకు వచ్చిన బోరింగులను బాగు చేయించామని అన్నారు.ఇటీవల గ్రామంలో వినాయక వినాయక చవితి సందర్భంగా మూడు విగ్రహాలను పెట్టడం జరిగిందని అన్నారు . గ్రామంలో గ్రామపంచాయతీ భవనం ఉందని అన్నారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తమ గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తున్నారని అన్నారు.

## కిషాన్ మేళాలతో రైతులకు అధిక ప్రయోజనాలు

- రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**పోలవరం జిల్లా-సెప్టెంబర్ 29(సత్యనిష్ఠ):** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ సాగు, పంటల వైవిధ్యీకరణ, పంటల బీమా, నీటి సంరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అడ్డతీగల మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి కళ్యాణ మండపంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.జె.వి. రామ్మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన కిషాన్ మేళా-2026 కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతే దేశానికి వెన్నెముక అని, రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాదని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, డ్రిప్ ఇరిగేషన్, సోలార్ ఫెన్సింగ్, రాయితీ రుణాలు, పంటల బీమా తదితర పథకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. మట్టి పరీక్షలు, నాణ్యమైన విత్తనాలు, శాస్త్రీయ ఎరువుల వినియోగం, సూక్ష్మ నీటిపారుదల, సేంద్రియ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు అధిక దిగుబడులు, ఆదాయం సాధించవచ్చన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, ఉద్యానవనం, మత్స్యరంగం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అనుబంధ రంగాలపై కూడా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల పరిశోధనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించి, ఉత్తమ రైతులను సన్మానించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షుడు జర్తా వెంకట రమణరెడ్డి, పల్లాల వెంకటరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం ప్రతినిధి కనిగిరి రాంబాబు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు బి. హరిబాబు, పాము అర్జున్, ముప్పన కేశవ్, మాజీ ఎంపీపీలు గొర్లె శ్రీకాంత్, తీగల ప్రభ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.జె.వి. రామ్మోహనరావు, ఏడీఏ సావిత్రి, ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి రాబిన్ సుదర్శన్, ఆత్మ పీడీ కంభం రాబర్ట్ పాల్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు గోవర్ధన్ రావు, శ్రీనివాస్, హెచ్ఆర్ఎస్ శాస్త్రవేత్తలు ఉషాకుమారి, మమత, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవి, నరేంద్ర కుమార్, డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధి దేవదానం, వ్యవసాయ అధికారులు కింటుకూరి లక్ష్మణరావు, శ్రీనివాస్, బ్యాంకు మేనేజర్ ప్రదీప్, జనసేన నాయకులు జయరాం, యెర్రంశెట్టి రత్నకుమారి, యేసుబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, అదారి నాగబాబు, మాజీ ఎంపీటీసీ ఆదిలక్ష్మి, బుల్లియమ్మ, టీడీపీ నాయకులు గణజాల తాతారావు, అన్నం అబ్బాయిరెడ్డి, దాని శివకుమార్, స్వర్ణలత, చెక్క అప్పారావు, సత్యవేణి, మద్దాల మదన్ మోహన్, బాపనమ్మ, ఏఎంసీ డైరెక్టర్లు గీతాదేవి, జనసేన మహిళా నాయకురాలు పాతర సీతామహాలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

- ఘనంగా విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు
- రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య



**కోదాడ సెప్టెంబర్ 29 (సత్యనిష్ఠ)** విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యకరమైన అలవాట్ల తో తమ వృద్ధాప్య జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని సంఘ భవనం లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన సెప్టెంబర్ నెలలో జరుపు కునే విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ కాలం ప్రభుత్వానికి సేవలు అందించిన పెన్షనర్లు విశ్రాంతి జీవితం లో ఆరోగ్యాన్ని పరిరక్షించు కుంటూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలు, బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, పెన్షనర్ల హక్కుల పరి రక్షణకు సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాస రావు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, రాష్ట్ర కౌన్సిలర్ పొట్ట జగన్మోహన్ రావు, ఉపాధ్యక్షులు జి భ్రమరాంబ, గులాం యాస్థాని, బాలేమియా, విద్యాసాగర్ రావు పెన్షనర్లు పాల్గొన్నారు.

## నడిగూడెంలో ఘనంగా పోషణ మాసం వేడుకల



**కోదాడ - సెప్టెంబర్ 29 (సత్యనిష్ట)** నడిగూడెం మండల కేంద్రం లోని అంగన్వాడి సెంటర్ 1 నందు పోషణ మాసం వేడుకల ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారుల చేత అమ్మమ్మల కు నాయనమ్మల కు తాతయ్యల కు గౌరవముగా పిల్లలు, పెద్దల పాదాలను కడిగి, పువ్వులతో పూలాభిషేకం చేసి పాదాల కు సాష్టాంగ నమస్కారం చేసారు. ఈ సందర్భంగా పెద్దలు తమకు పాదాభి వందనం చేసిన చిన్నారుల కు ఆశీర్వాదాల ను అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కొండలమ్మ, కవిత, సవిత, స్వర్ణ కుమారి, శకుంతల, పెద్దలు చిన్నారులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయం

- అన్నదానం పుణ్యకార్యం
- మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు



**కోదాడ-సెప్టెంబర్ 29 (సత్యనిష్ట)** పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని రంగా థియేటర్ లో పితృ మహాలయ పక్షాల సందర్భంగా ఏర్పాటు చేసిన 15 రోజుల పాటు అన్నదాన కార్యక్రమానికి రెండో రోజు వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దాతగా ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు ఆర్థిక సహకారంతో పైడిమర్రి చంద్రయ్యా, సుబ్బమ్మ, జానకి, పాల్వాయి అజయ్, ఉప్పల రమణ ల జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజుల పాటు పితృ పక్షాల సందర్భంగా సేవా దృక్పథం తో ఆర్య వైశ్య సంఘం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సంఘం నాయకులు పైడిమర్రి సత్తిబాబు, అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి పందిరి సత్యనారాయణ, కోశాధికారి గాదంశెట్టి శ్రీనివాసరావు, గరినే ఉమా, శ్రీధర్, చల్లా ప్రకాష్, ఇరుకుల్లా చెన్న కేశవరావు, ఓరుగంటి కిట్టు, కొత్తూరు శ్రీను, శంకర్, సాయి, చీదెళ్ల హనుమంత రావు, వెంపటి ప్రసాద్, పైడిమర్రి రామారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషన్ జానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలి యాకుబ్



**సత్య నిష్ఠం ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి:** కేంద్ర ఎన్నిక కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ని వెంటనే అరెస్ట్ చెయ్యాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాకుబ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం మండల పరిధిలోని కేతావారిగూడెం గ్రామం లో అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా అయన మాట్లడు తూ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ స్వతంత్ర ప్రాతిపత్తి గల దేశ ఎన్నికల అధికా రి జానేష్ కుమార్ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఒక ఏజెంట్గా ఎవరిస్తున్నారని అన్నారు వెంటనే అరెస్టు చేసి సర్వ క్రియతో దేశవ్యాప్తంగా తొలగించిన 12 కోట్ల చిలుకు ఓట్లని యధావిధిగా హోటల్ జాబితాలో చేర్చాలని కోరారు ఇలాంటి రాజ్యాంగాన్ని ఉల్లగట్టించి కమిషన్ సభ్యులకు తెలియకుండా 14 సార్లు లోపాలను ఎత్తిచూపితే ఒక్కసారి కూడా వాటిపై దృష్టి సారించకుండా బిజెపికి అనుకూలంగా వివరించటం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు గతంలో ఎన్నికల అధికారిగా అతను తీసుకున్న నిర్ణయాలపై ఏకంగా పార్లమెంట్లో ఏప్రిల్ 2026 లో అవిసంస్థల తీర్మానం తీసుకొని అధికార బిజెపి జానేశ్ కుమార్ ను ఎక్కించే పనిలో ఉంది కేంద్ర ఎన్నికల సంఘం ముగ్గురు కమిషన్ ఆధ్వర్యంలో పనిచేసే రాజ్యాంగ సంస్థ దాని నిర్ణయాలు ముగ్గురు సమితితో లేదా మెజార్టీ నిర్ణయంతో జరగాలి కానీ ఒక్కడే ఇలాంటి నిర్ణయాలు తీసుకొని ఓటర్లని భయభ్రాంతులకు గురి చేయటం సరైనది కాదని అన్నారు ఇద్దరు ఎన్నికల అధికారులు క్యాబినెట్ కార్యదర్శి సోమనాథులు కలిసి ఈ మార్పు చట్ట విరుద్ధమని ఫిర్యాదు చేసినప్పటికీ ప్రక్రియ అలా కొనసాగటం దుర్మార్గమని అన్నారు అరెస్టు చేసి జైల్లో పెట్టాలని భవిష్యత్తులో ఎవరు ఇలా చేయకుండా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య యానాల సోమయ్య దోసపాటి బిక్షం బి అర్జున్ మాజీ సర్పంచ్ ప్రేమగాని వెంకటేశ్వర్లు మీసాల మట్టయ్య బి శ్రీనివాస్ దోసపాటి బిక్షం మండవ సైదులు సుధాకర్ రాయిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నమట్టపల్లి గ్రామంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు



**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్ పురం మండలం చిన్నమట్టపల్లి గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను, అంగన్వాడీ టీచర్లు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ వి.మల్లిక, సూపర్‌వైజర్ జి.పద్మావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆఫీసర్ వి. మల్లిక మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు సరైన పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐరన్, విటమిన్లు కలిగిన స్థానిక కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు మరియు పౌష్టికాహారాన్ని తమ దైనందిన ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సూపర్‌వైజర్ జి. పద్మావతి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహార లోపాన్ని నివారిం చడమే ఈ మాసోత్సవాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయా పాత్రదారులు, గ్రామస్తులు, గర్భిణులు, బాలింతలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రంగుండ్లలో పోషకాహారంపై అవగాహన



**సత్య నిష్ఠ :తిరుమలగిరి (సాగర్), సెప్టెంబర్ 29:** తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల తండ గ్రామపంచాయతీలో పోషణ మాసంలో భాగంగా పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి మేడం విద్యార్థులు, గ్రామ మహిళలకు ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించారు. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవాలని, ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. మైదా పదార్థాలు, బయట లభించే చిరుతిళ్లకు దూరంగా ఉండాలని, ఒకసారి ఉపయోగించిన వంట నూనెను పదేపదే ఉపయోగించకూడదని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ అంగోతు గోపాల్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి మధు, ఉపసర్పంచ్ బంగారి మన్యం నాయక్,1వ వార్డు సభ్యుడు సర్దార్,3వ వార్డు సభ్యురాలు కమలి 4వ వార్డు సభ్యుడు లక్ష్మి శ్రీను నాయక్,9వ వార్డు సభ్యుడు రాములు నాయక్ పాటు గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడికి రాజకీయ నేత అభినందనలు

కోదాడ – సెప్టెంబర్ 29 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గ పరిధిలోని నడిగూడెం మండలం కాగిత రామ చంద్రపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు దోసపాటి సతీష్‌కుమార్ జన్మదిన వేడుకలను యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఏర్పాటు చేశారు. గుట్టలో పండుగ వాతావరణం అత్యంత వైభవంగా కేక్ కటింగ్ శాలవాళ్ళతో గాన సత్కారం, జన్మదిన పండుగ వాతావరణంలో అత్యంత వైభవంగా కోలహాలంగా మరియు ఘనంగా రాజకీయ నేత మాజీ సర్పంచ్ ఎంవిఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనేకమంది చరవాణి ద్వారా ప్రత్యేకంగాను అభినందించారు. ఆత్మీయులు ఏర్పాటు చేసిన తర్వాత నిర్వహించుకున్నారు. జన్మదిన పరిష్కరించు కొని




తన యాదగిరిగుట్టలో తెల్లవారు జామున నుంచి ఉత్సవ వాతావరణ, జన సందోహం తో కిటకిట లాడి పోయింది. జన్మదిన పురస్కరించుకొని తెల్లవారుజాము నంచే ఉపాధ్యాయ, జర్నలిస్టు మిత్రులు, వివిధ యూత్ సంఘాలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మరియు వివిధ యూత్ సభ్యులు రాజకీయ నాయకులు ఆయన సమక్షం లో ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి పరస్పర స్వీట్లు తినిపించు కొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పూల మాలలు శాలువాలు కప్పి ప్రత్యేక జ్ఞాపకలతో ఘనంగా సత్కరించారు. అందరికీ అందుబాటులో ఉంట నని దోసపాటి సతీష్ కుమార్ అన్నారు. ఇళలు చప్పట్లు నినాదాలతో మారు మోగింది అభిమానులు యూత్ సభ్యులు పెద్ద పెట్టున చేసిన నినాదాలు వేడుకలను ఉత్సవాన్ని తన పై ఏనలేని ప్రేమను కురిపించి జన్మదిన వేడుకలు పండగల నిర్వ హించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్య వాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు తనకు ఉన్నంత బలమని రాబోయే రోజుల్లో ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని పునరుద్ఘ ఘటించారు. జన్మదిన వేడుకల్లో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నడిగోటి పార్వతమ్మకి నివాళి

- **స్నేహితుడికి చిన్న సాయం అందించిన ముప్పిడి మారయ్య**

నార్కట్‌పల్లి–సెప్టెంబర్ 29 (సత్యనిష్ఠ): నడిగోటి పార్వతమ్మ 20-09-2026 రోజున స్వర్గస్తులైనారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను వారి భర్త నడిగోటి యాదయ్య ,అతని తల్లి చిన్నప్పుడే చనిపోయింది. అతను చిన్నప్పటి నుండి పేద బతుకులోనే బతికాడు. అతనికి ముగ్గురు కొడుకులు, ఒక బిడ్డ. వారి బతుకులు కూడా పేద బతుకులే. ఇన్ని రోజులు తన భార్య కష్టంతోనే బతికాడు. ఇప్పుడు అతను వృద్ధుడు అయ్యాడు. ఒక్క కొడుకు వికలాంగుడు. వీరిద్దరూ పింఛన్‌తోనే బతికే పరిస్థితి వచ్చింది.

**నా స్నేహితుడు యాదయ్య... ముప్పిడి మారయ్య**

ఈ సందర్భంగా ముప్పిడి మారయ్య మాట్లాడుతూ నడిగోటి యాదయ్య తాను చిన్ననాటి స్నేహితులము. అతని తల్లి



చిన్నప్పుడే చనిపోయింది, నా తల్లి కూడా చిన్నప్పుడే చనిపోయింది. మేము ఇద్దరం ఒకే చోట జీతం ఉండి, ఎడ్లకు సద్ది, పిండి ముద్దలు పెడితే, అట్టి ముద్దలు కడుక్కొని తిని బతికిన బ్రాతుకు మాది. అందుగురించి నా వంతు సాయంగా, నా దోస్తానాన్ని నిరూపించుకోవడానికి,నడిగోటి యాదయ్య గారికి 25 కిలోల బియ్యం ఇచ్చాను అన్నారు.

# నార్కట్‌పల్లి పోలీసులు తనపై అన్యాయంగా కేసులు పెట్టారు

- **ప్రామిసరీ నోట్లు పత్రాలుతీసుకెళ్లిన విషయంలో మాకు న్యాయం చేయాలి**
- **ముప్పిడి మారయ్య**

**నార్కట్‌పల్లి -సెప్టెంబర్ 29( సత్యనిష్ఠ)**

నార్కట్పల్లి పోలీసులు తనపై అన్యాయంగా కేసులు పెట్టారని ఔరవాని గ్రామానికి చెందిన ముప్పిడి మారయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ముప్పిడి మారయ్య, తండ్రి ఎల్లయ్య, కులం మాదిగ, వయసు 68, గ్రామం ఔరవాణి, మండలం నార్కట్ పల్లి, జిల్లా నల్గొండ నివాసిని అన్నారు.

1. కొట్లాట కేసులో అన్యాయం – తేదీ 11-01-2019.

A గ్రూప్: 1) ముప్పిడి లింగాలు తండ్రి లక్ష్మయ్య, 2) ముప్పిడి శంకర్ తండ్రి మైసయ్య, 3) ఎక్కురి గోపాల్ తండ్రి ఎల్లయ్య, 4) బొజ్జ మహేష్ తండ్రి యాదయ్య – ఫోన్: 9010135497

బీ గ్రూప్: 1) ముప్పిడి రమేష్ తండ్రి పర్వతాలు, 2) ముప్పిడి సైదులు తండ్రి పర్వతాలు, 3) ముప్పిడి పర్వతాలు తండ్రి లింగయ్య.

ముప్పిడి లింగాలు నడిగోటి నరసింహ గారికి 300 రూపాయలు ఇచ్చి ఇరు వర్గాలను కూడా కొట్టించాడు. అప్పుడు కొట్లాట జరిగింది. లింగాలు వర్గం రెండో వర్గం మీద,కేసు పెట్టించాడు ముప్పిడి రవి మొదటి గ్రూప్ మీద కేసు పెట్టారు. అసలు ఈ కొట్లాట కేసు కంటే 15 రోజుల ముందే జరిగింది. ఆ తరువాత పోలీసు వారు నడిగోటి నరసింహ పేరు తీసేసి నా పేరు పెట్టారు. ఇది జరిగింది



2. మా వదిన ముప్పిడి పిచ్చమ్మ హత్య జరిగింది

పిచ్చమ్మ వద్ద నకరికంటి చంద్రమోహన్ 10 లక్షలు, అప్పుగా తీసుకొని సిలివేరు లక్ష్మయ్య 5 లక్షలు అప్పు తీసుకున్నారు. నారా బోయిన అంజయ్య పాత కక్షతో కలిసి ఈ ముగ్గురు మా వదినను చంపి బావిలో వేశారు.

ఈ కేసు విచారణలో ఎస్.ఐ అంకిరెడ్డి, సి.ఐ నాగరాజు , డి.ఎస్.పి శివరామిరెడ్డి మేము వారసులమైన ముప్పిడి లింగయ్య, ముప్పిడి మారయ్య లేని సమయంలో , పిచ్చమ్మ ఇంట్లో ఊరిలో కొంతమందికి అప్పుగా ఇచ్చిన ప్రామిసరీ నోటు పత్రాలను తీసుకుపోయి నార్కట్ పల్లి పి.ఎస్ లో పెట్టుకున్నారు. ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చినా ఇవ్వడం లేదు. దయచేసి ఇప్పించగలరని విజ్ఞప్తి

3. భూమి వివాదంలో నాపై.అక్రమ కేసులు

మా అన్న ముప్పిడి ఇస్తారి భూమిని కాసర్ల సత్తిరెడ్డికి అమ్మితే, అందులో నా 10 గుంటల భూమిని కలుపుకున్నాడు. దాని గురించి నిలదీసినందుకు నాపై కేసు పెట్టారు.

మా బావి దగ్గర అందరం ఎకరానికి ఒక గుంట చొప్పున బాటకు తీశాము. కాసర్ల పిచ్చిరెడ్డి, సత్తిరెడ్డి, నర్సిరెడ్డిలకు 18 ఎకరాలు ఉండి 4 గుంటలు మాత్రమే బాటకు తీశారు. దాని గురించి బాటలో ఆపి అడిగినందుకు ఎస్.ఐ విష్ణుమూర్తి గారు నాపై కేసు పెట్టారు. కావున తమరు ఊరిలో మళ్లీ ఇంకొక్సారి విచారణ జరిపించి, నాపై పెట్టిన అన్యాయపు కేసులపై చర్య తీసుకుని, మా ప్రామిసరీ నోట్లను ఇప్పించి నాకు న్యాయం చేయగలరని వేడుకుంటున్నాను.

**ఇట్లు**
**తమ విధేయుడు,**
**ముప్పిడి మారయ్య,**
**సెల్: 9492186183.**

## జన గణనలో ఓబీసీ కాలము చేర్చాల్సిందే

- **40 ప్రశ్నలతో జారీ చేసిన కులగణన గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



హైదరాబాద్–సెప్టెంబర్ 29( సత్యనిష్ఠ): జాతి జనగణలో ఎస్సీ,ఎస్టీలతోపాటు ఓబీసీ కాలమును కూడా చేర్చాల్సిందేనని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 8న ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఓబిసి చేపడతామని హామీ ఇచ్చి ఈరోజు ఆ యొక్క హామీని విస్మరించిందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సినటువంటి మిగతా పార్టీలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని అన్నారు.జనగణన పై జాతీయ స్థాయిలో అఖిలపక్ష పార్టీల మేధావుల కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే 40 ప్రశ్నలతో కూడిన గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని అన్నారు.బిజెపి ప్రభుత్వం పూర్తి బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య రాంబాబు యాదవ్ నక్క నాగరాజు తాడూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్లో విద్యార్థులకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్





**నల్లగొండ–సెప్టెంబర్ 29 (సత్య నిష్ఠ):**స్థానిక నారాయణ స్కూల్‌లో 1,2వతరగతి విద్యార్థులకు మంగళవారం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగినది. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను, వారి నైపుణ్యాన్ని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వివరించడం జరిగి నది. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వసన్ని పెంపొం దించడమే ఈ కార్యక్రమం లక్ష్యం అని పేర్కొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ డీజీఎమ్ వెంకటరమణ రెడ్డి, ఈ ఛాంప్స్ ఆర్ డ డి స్వాతి లక్ష్మి, ఏజి ఏం శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ సునీత రాజ్ ప్రిన్సిపాల్ దివ్యరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ అనూష, ప్రవళిక మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.